
విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడతున్న సీఐ

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 23: వేసవి సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి సూచించారు. ఈ విద్యాసంవత్సరం చివరిరోజు బుధవారం గోదావరిఖని అశోక్‌నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రోగెస్ కార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో జరిగిన సమావేశంలో సీఐ మాట్లాడారు. ప్రధానంగా పిల్లలు సెల్‌ఫోన్ వాడకం, చెడు అలవాట్లకు గురికాకుండా చూడాలన్నారు. వందశాతం ఉత్తీర్ణతపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. విఠల్‌నగర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి వన్‌టౌన్ సీఐ 2 రవీందర్ హాజరయ్యారు. వేసవి సెలవుల జాగ్రత్తలు, సూచనలు, సైబర్‌క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ఇక్కడ పాఠశాల హెచ్‌ఎం జింక మల్లేశ్, ఉపాధ్యాయులు రమాదేవి, శాస్త్రి, నరేశ్, రామచంద్రరావు ఉన్నారు.

# రజతోత్సవ సభకు తరలిరావాలి


కోల్‌సిటీ : అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ కవిత


కోల్‌సిటీ : ర్యాలీలో గజమాలతో ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

కోల్‌సిటీ/పాలకుర్తి, ఏప్రిల్ 23: ఈ నెల 27న నిర్వహించ నున్న బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు అభిమానులు, కార్యకర్తలు కొత్త చరిత్రను సృష్టిస్తుందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం జిల్లాలో పర్యటించిన కవిత పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోదావరిఖనిలో గౌడ కులస్తులు నూతన ఆలయంలో ప్రతిష్టించిన శ్రీ రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్నారు. నెత్తిన బోనమెత్తుకొని అమ్మవారి ఆలయానికి వచ్చారు. అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు, కులస్తులు ఎమ్మెల్సీని సత్కరించారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గోదావరిఖని లో కశ్మీర్‌లో ఉగ్రవా దుల దాడిని ఖండించారు. మృతులకు కొవ్వొత్తులకు నివాళులర్పించారు.

### ఈశ్వర్ 50 ఏళ్ల ప్రస్థానం పుస్తకం అందజేత

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన 50ఏళ్ల ప్రస్థానం పేరుతో ముద్రించిన పుస్తకాన్ని ఎమ్మెల్సీ కవితకు అందజేశారు. ఈశ్వర్ రాజకీయ జీవితంలో నెలకొన్న అనేక సంఘటనలకు సజీవ సాక్షంగా ఆ పుస్తకాన్ని ముద్రించగా ఆమె ఆసక్తిగా చదివారు.కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు చిరుమళ్ల రాకేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు కౌశిక్ హరి, దాసరి ఉష, గంట రాములు, పసుల చరణ్, బండారి శ్రీనివాస్, ఉప్పు రాజ్ కుమార్, బాలాజీ రావు, పెంట రాజేష్, తగరం శంకర్ లాల్, బొడ్డు రవీందర్, సంధ్యారెడ్డి, నారాయణదాసు మారుతి ఉన్నారు.

### సభకు తరలిరావాలి

రామగిరి ఏప్రిల్ 23 : ఈ నెల 27 ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు సింగరేణియులు తరలి రావాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం అనంతరం నేరుగా ఆమె సెంటినరీకాలనీ కార్మిక క్షేత్రానికి చేరుకున్నారు. టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ సెక్రటరీ సంపత్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ వారి కూతురు, అల్లుడు తేజశ్రీరెడ్డి– శశాంక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు కార్మికులు తండోప తండాలుగా కదిలి విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, నాయకులు కాపుకృష్ణ, పెంట రాజేశ్, మాజీ సర్పంచ్ అల్లం పద్మ, మాజీ వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి భాస్కర్, శ్రీకాంతారావు, శ్రీనివాస్‌రెడ్డి, రవిశంకర్, దాసరి మల్లేశ్, కేశవరావు, సురేందర్‌రావు, క్రాంతి, గాంధీ, శేఖర్, సందీప్, వీరాగోని సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.


కశ్మీర్ మృతులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కవిత, నాయకులు


బోనం ఎత్తుకొని వస్తున్న ఎమ్మెల్సీ కవిత


ఎమ్మెల్సీ కవితకు 50 ఏళ్ల ప్రస్థానం పుస్తకం అందజేస్తున్న ఈశ్వర్

# వరంగల్ సభకు దండుగా కదులుదాం

కమాన్‌పూర్,ఏప్రిల్ 23: మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాలతో మండల కేంద్రంతోపాటు గుండారం, రొంపికుంట, నాగారం గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ మహాసభకు ప్రజలు,బీఆర్‌ఎస్ శ్రేణులు దండుగా కదిలిరావాలని, ఈ సభ చరిత్రలో నిలిచిపోవడం ఖాయమన్నారు. రజతోత్సవ మహాసభకు ప్రతి వాడవాడలా నుంచి తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**పదండి పోదాం..పదండి పోదాం**

రామగిరి, ఏప్రిల్ 23: ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు రామగిరి మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివెళ్లేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఎక్కడ చూసినా వాల్‌రైటింగ్ ప్రజలను రజతోత్సవ సభ వైపు దృష్టి సారించేలా ఆకట్టుకుంటున్నాయి. ప్రతి గ్రామంలో వాడవాడనా ఎక్కడ చూసినా రజతోత్సవ సభ వాల్‌రైటింగ్ దర్శనమిస్తున్నాయి. దీనితో ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. సభకు స్వచ్ఛందంగా వచ్చే వారిని తరలించేందుకు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.


కమాన్‌పూర్ : పోస్టర్లు విడుదల చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## పర్యాటకరంగ అభివృద్ధికి ప్రోత్సాహం

- ఎమ్మెల్యే మక్కాన్ సింగ్
- 'శుభం రిజెన్సీ' హోటల్ ప్రారంభం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 23: గోదావరిఖనిలోని దుర్గానగర్‌లో ప్రముఖ వైద్యుడు నాగిరెడ్డి నిర్మించిన శుభం రిజెన్సీ హోటల్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు బుధవారం రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. సకల కార్యక్రమాల నిర్వహణకు, సకల వసతులు కలిగిన ఇలాంటి వ్యాపార అభివృద్ధి ప్రాజెక్టులు నగర అభివృద్ధికి దోహదపడుతాయన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాయన్నారు. ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇక్కడ హోటల్ యాజమాన్యం, వ్యాపార వర్గాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.


శుభం రిజెన్సీ హోటల్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

## రూ. 11.94లక్షల అక్రమ ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ సొమ్ము రికవరీ

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఏప్రిల్ 23: జిల్లాలో ప్రభుత్వ ప్రాజెక్టుల గురించి నిర్వహించిన భూసేకరణలో జరిగిన అక్రమ ఆర్ అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లింపులకు సంబంధించిన రూ.11లక్షల 94వేల 180ల సొమ్ము రికవరీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రామగిరి మండలం పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని (మంగళపల్లి గ్రామం)లో గతంలో సింగరేణి కోసం జరిగిన భూసేకరణలో మరణించిన వారి పేర్లపై మంజూరైన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి నిధులు రూ.11లక్షల 94వేల 180ల అక్రమాలకు పాల్పడి, నకిలీ రికార్డు సృష్టించి తప్పుడు గుర్తింపు పత్రాలను ఉపయోగించి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి చట్ట విరుద్ధంగా తీసుకున్నారని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ తేల్చిందన్నారు. వీరు అందించిన నివేదిక ప్రకారం ఆ సొమ్ము రికవరి వసూలు చేశామన్నారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ నివేదిక ప్రకారం అక్రమాలకు పాల్పడిన కల్వల సునీల్ కుమార్, కల్వవిజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖల అనిల్ కుమార్, కల్వల విలీషా, కనుకుంట్ల శ్రీనివాస్, కూర్ర రాజేందర్, మోడీ శ్రీనివాస్‌పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి గోదావరిఖని–2 టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రిమినల్ కేసు కేసు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు.

## పగిలిన యాష్‌పాండ్ పైపులైను

అంతర్గాం, ఏప్రిల్ 23: అంతర్గాం మండలం కుందనపల్లి ఏరియా అక్బర్‌నగర్ కాలనీలో బుధవారం ఎన్టీపీసీ యాష్‌పాండ్‌కు వెళ్లే పైపులైను పగలడంతో సమీపంలోని ఇళ్లలోకి బూడిదనీరు చేరి కాలనీ మొత్తం జలమయమైంది. ఎన్టీపీసీ నుంచి కుందనపల్లి యాష్‌పాండ్ వెళ్లే పైపులైను ఇళ్లను ఆనుకొని ఉండడంతో పైపులైను పగలగా ఒక్కసారిగా మొదలైన బూడిద లీకేజీ గంటల పాటు కొనసాగడంతో భయాందోళనలకు గురై కాలనీ వాసులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ అధికారులు పైపులైనుకు బూడిద నీటి సరఫరా నిలిపివేయడంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికే సమీపంలోని ఇళ్లతో పాటు వంద మీటర్ల మేరకు రహదారిపై బూడిద చేరడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీపీసీ యాజమాన్యం తమ గ్రామంతోపాటు కాలనీపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి మొత్తం బూడిదనీరు చేరి నిండిపోవడంతో ఇల్లలో ఉండడం వీలు కాని పరిస్థితి నెలకొంది. కాలనీని స్థానిక రామగుండం ఎస్సై సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకుడు ఆసిఫ్ సందర్శించారు. సంఘటన స్థలాన్ని అధికారులు సందర్శించకపోవడంతో కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 23: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, పెద్దబొంకూర్, కొత్తపల్లి, మూలసాల, భోజన్నపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి గ్రామాల్లో పెద్దపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప–సురేందర్, సింగిల్ విండొ చైర్మన్ మాదిరెడ్డి నర్సింహరెడ్డి, సీఈవొ మెట్టు మదన్‌మోహన్, డైరెక్టర్‌లు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎలిగేడులో..**

ఎలిగేడు, ఏప్రిల్ 23 ఎలిగేడు సహకార సంఘం ఆధ్వర్యంలో బుర్హాన్‌మియాపేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సుల్తాన్‌పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మాదర్శ పాఠశాల పథకం ద్వారా ఏపీపీ నిధులు, స్పెషల్ ఫండ్స్ ద్వారా నూతన డైనింగ్ హాల్,ప్రహారి నిర్మాణం,మరుగుదొడ్లు ఇతర పనులకు రూ.లు 43 లక్షలతో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించిరు. మండలంలో 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. 69 మందికి 74,55,500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించారు. 19 మందికి ఎల్వోసీ ద్వారా 49. 92 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేసి, అనంతరం డైనింగ్ హాల్ లో స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు

గోదావరిఖని, ఏప్రిల్ 23: సింగరేణిలో ఇకనుంచి సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్‌గా గుర్తింపు ఇస్తూ బుధవారం యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. కంపెనీలో కేటగిరి 1లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్‌గా నామకరణ చేశారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్‌బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సీఎండీ బలరాం అమలు పరుచాలని ఆదేశించడంతో ఉత్తర్వులు జారితో సింగరేణిలోని 14వేల మంది జనరల్ మజ్దూర్లతోపాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్ఫూర్తికి అభినందన

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 23: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన విద్యార్థిని కన్నాపురం స్ఫూర్తి అత్యుత్తమ మార్కులు సాధించింది. 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించగా, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు అభినందించారు. బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో స్ఫూర్తిని శాలువతో సన్మానించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హెచ్‌ఈసీ గ్రూప్ చదివిని స్ఫూర్తి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఇక్కడ జిల్లా నోడల్ అధికారి కల్పన, అధ్యాపకులు సంపత్, నరేశ్, శంకర్ ఉన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

గోదావరిఖని, ఏప్రిల్ 23: కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలను వేగవంతం చేస్తుందన్నారు. అన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు ఏఐటీయూసీ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక్కడ యూనియన్ కేంద్ర కార్యదర్శి కే స్వామి, ఆర్జీ–1 బ్రాంచీ కార్యదర్శి ఆరెల్లి పోశం, నాయకులు రంగు శ్రీనివాస్, గోశిక మోహన్, కే కనకరాజ్, ఎంఏ గౌస్, దాసరి శ్రీనివాస్ ఉన్నారు.

## వడదెబ్బతో లారీ డ్రైవర్ మృతి

యైటింక్లయిన్ కాలనీ,ఏప్రిల్ 23: గోదావరిఖని టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలనీ పట్టణంలో పుల్లూరి రమేష్ (35) అనే లారీ డ్రైవర్ వడదెబ్బతో మృతి చెందాడు. ఘటనకు సంబంధించి మృతుడి భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలనీలోని టీ2–393 క్వార్టర్‌లో నివాసం ఉంటున్న రమేష్ ప్రైవేటు లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో వడదెబ్బకు గురై సంతోష్‌నగర్ సమీపంలో కుప్పకూలి మృతి చెందినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

## అధికారుల తనిఖీలు

మంథని, ఏప్రిల్ 23: పట్టణంలోని పలు కిరాణ, హోటల్స్, బేకరీ షాపులను మున్సిపల్ కమిషనర్ మనోహర్, హెల్త్ అసిస్టెంట్ సునీల్‌లు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను విక్రయించే పలువురు దుకాణ షాపుల యజమానులకు వారు జరిమానాలు విధించారు. అదే విధంగా బేకరీ, హోటల్స్‌లలో వాడుతున్న ఆహార పదార్థాలను పరిశీలించడంతో పాటు గడువు ముగిసి పోయి ఉన్న ఆహార పదార్థాలను సీజ్ చేశారు. వారి వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## కాలేయ వ్యాధిగ్రస్తులకు సగం వేతనం

గోదావరిఖని, ఏప్రిల్ 23: తీవ్ర కాలేయ వ్యాధి భారీనపడిన సింగరేణి కార్మికులకు సగం వేతనంతో ప్రత్యేక సెలవు అమలుపై బుధవారం సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారిచేసింది. ఇదివరకు ఏడు వ్యాధులకు అదనంగా సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాలతో కాలేయ వ్యాధికి కూడ సగం జీతం, సెలవు మంజూరుకు జీఎం పర్సనల్ సర్క్యులర్‌ను జారీ చేశారు.

## ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 23: పెద్దకల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం తరగతులు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌లక్ష్మినర్సయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.


**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 828 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
BODAKUNTA SHASHIKALA & Others ...Opponents
**NOTICE**
To,
O-1 BODAKUNTA SHAHIKALA, W/o.K.Srinivas, R/o. H.No.21-2-186/B, Sadhana Nagar, Godavarikhani. Peddapalli Dist.
O-2 GANGADI RAVINDER REDDY, S/o. Thirupathi Reddy, R/o. H.No.19-1-73, Markandeya Colony, Godavarikhani, Peddapalli Dist.
O-3 NASPURI RAJESHAM, S/o. Sailu, R/o. H.No.18-2-3, Addaguntapalli, Godavarikhani, Peddapalli Dist.
O-4 KOTA SRINIVAS, S/o. Kanakaiah, R/o. H.No.21-2-186/B, Sadhana Nagar, Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 822 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
PUNNAM RAJU & Others ...Opponents
**NOTICE**
To,
O-1 PUNNAM RAJU, S/o.Swamy, R/o. H.No.6-1-83/71/A, Prashanth Nagar, Godavarikhani, Peddapalli Dist.
O-3 PILLAGURIVIGANDLA JANARDHAN, S/o. Yellaiah, R/o. H.No.6-1-83/53, Prashanth Nagar, Godavarikhani, Peddapalli Dist.
O-4 PUNNAM CHIRANJEEVI, S/o. Venkata Swamy, R/o. H.No.5-3-135/8/2/1, Malkapur, Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**ప్రకటన**
ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ కలవేన రాజకుమార్ S/o. కొమురయ్య , వయస్సు: 53 సం||లు , వృత్తి: బిజినెస్, నివాసము: ఇంటి నెం. 2-24, పెద్దబొంకూర్, పెద్దపల్లి జిల్లా, పెద్దబొంకూర్ అబాది గ్రామ కంఠం యందలి సర్వేనెం. 521, విస్తీర్ణము: 302.13 చదరపు గజములు సరియగు 252.61 చదరపు మీటర్లు గల ఖాళీ నివేశన స్థలములో జతపరిచిన లో కల ఈ హద్దులు: ఉత్తరం: నిమ్మల సురేష్ మరియు నిమ్మల సది గారి ఖాళీ స్థలం, దక్షిణం: కొలనూర్ రోడ్, తూర్పు: కలవేన సత్యనారాయణ గారి ఖాళీ స్థలం, పడమర: కలవేన సత్యనారాయణ గారి ఖాళీ స్థలం, దీని యొక్క యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధినములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి గారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడి (3) రోజులలో ఈ క్రింది చిరునామాలో తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
ఇ.నెం.3-7-852/1,వావిలాలపల్లి కరీంనగర్
సెల్: 9849331558

**ప్రకటన**
ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ రామటెంకి సదయ్య S/o. శంకరయ్య, వయస్సు: 41 సం||లు , వృత్తి: బిజినెస్, నివాసము: ఇంటి నెం. 8-6-458/1, భగత్‌సింగ్‌నగర్, ,గోదావరిఖని, రామగుండం, జిల్లా పెద్దపల్లి పెద్దపల్లి నగరము కోడ్ నెం. 2016012, యందలి సాగర్ రోడ్డు మేయిన్‌రోడ్, లోకాలిటిలోని బి.టి. ఆర్. కప్పు గల ఇంటి నెం.3-3-147, విస్తీర్ణము 30.61 చ.గలు సరియగు 25.59 చ.మీలు గల ఖాళీ నివేశన స్థలములో (20) సం||ల క్రితం నిర్మించబడిన 237.50 చ. అడుగుల బి.టి.ఆర్. కప్పు నిర్మాణత గల ఇంటికి ప్లాన్ జతపరిచిన ప్రకారం లో కల ఈ హద్దులు: ఉత్తరం: గంజి లలిత గారి ఖాళీ స్థలం, దక్షిణం: 50 ఫీట్ల సాగర్ రోడ్, తూర్పు: గంజి రఘురాం గారి ఇల్లు, పడమర: గంజి శ్రీనివాస్ గారి ఇల్లు, దీని యొక్క యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధినములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి గారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడి (3) రోజులలో ఈ క్రింది చిరునామాలో తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
ఇ.నెం.3-7-852/1,వావిలాలపల్లి కరీంనగర్
సెల్: 9849331558

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 837 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
YAMSANI SRINIVAS & Others ...Opponents
**NOTICE**
To,
O-3 PONNAM SATYANARAYANA, S/o.Komuraiah, R/o.Qr.No.ST2-1380, Centenary Colony, Mdl:Ramagiri Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 835 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
NELARAPU MAHENDER & Others ...Opponents
**NOTICE**
To,
O-2 GAJULA CHANDRAMOULI, S/o.Rajalingu, R/o.H.No.14-3-102, Vittal Nagar, Godavarikhani Peddapalli Dist.
O-4 ETHIRAJ SURESH, S/o.chandraiah, R/o.H.No.15-2-548, Ramesh Nagar, Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 821 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
MUTHYALA MANOHAR & Others ...Opponents
**NOTICE**
To,
O-4 SHAKAPURAM RAJENDER, S/o.Lingaiah, R/o.H.No.4-2-256, Annapurna Colony, NTPC, Jyothinagar Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 827 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
DADI MURALI & Others ...Opponents
**NOTICE**
To,
O-1 DADI MURALI, S/o.Pocham, R/o.H.No.4-6-422/1, Annapurna Colony, NTPC, JyothiNagar, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 834 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
GADDAM MANI BABU & Others ...Opponents
**NOTICE**
To,
O-5 ELUKAPALLI SAMPATH, S/o. Lingaiah, R/o.H.No.20-5-284/3, Gandhinagar, Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
**ARB No. M/KA 825 of 2024**
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam. ...Disputant
AND
ARRAM SRAVAN KUMAR & Others ...Opponents
**NOTICE**
To,
O-2 BANDARAPU SHARATH KUMAR, S/o.Yadagiri, R/o.Qr.No.T2-33, 8 incline Colony, Godavarikhani, Peddapalli Dist.
O-3 TUNGUTURI NARESH KUMAR, S/o.Ramchander, R/o.Qr.No.ST2-1772, Centenary Colony, Mdl: Ramagiri, Peddapalli Dist.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

నమస్తే తెలంగాణ CLASSIFIED
**REAL ESTATE**
★తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రిలో సూట్ రూమ్స్ 0% ఇంట్రెస్ట్‌లో పొందగలరు. సంప్రదించండి: సెల్: 7075437805, 6301305523
NTK-00000

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189